17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,26 మే 2024


# మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో శనివారం ఆయా గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా మావోయిస్టులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేతిలో ప్లకార్డులు, ఫ్లెక్సీలు పట్టుకొని ర్యాలీ చేశారు. అడవి భూములు గిరిజనులకే చెందాలంటారు బీడీ ఆకుల కాంట్రాక్టర్స్ నుండి ముడుపులు రాకపోతే మాత్రం కల్లాల్లో ఉన్న బీడీ ఆకుల బస్తాలను కాల్చివేస్తారని, మా గ్రామాల్లో రోడ్లు వేస్తే అటవీ సంపద దోచుకోవడానికి అని అడ్డుకుంటారు డబ్బులు ఇస్తే అనుమతులు ఇస్తారు లేదంటే రోడ్డు పనులకు వినియోగించే యంత్రాలను తగలబెడతారా మావోయిస్టులారా, మేము ఉన్నది గిరిజనుల కోసమే అంటారు మేము ప్రయాణించే బస్సులను దగ్ధం చేస్తారు అంటూ, గిరిజన నరహంతక మావోయిస్టులను కఠినంగా శిక్షించాలి అని, గిరిజన ద్రోహులు మావోయిస్టులు మావోయిస్టులారా అమాయక ఆదివాసీలను మీ పనులకు వాడుకుంటారు అని, తిరిగి మమ్మల్లే హత్యలు చేస్తుంటారు ఈ హత్యలు ఎప్పుడు ఆపుతారు అని, మా గిరిజనుల ప్రాణాలంటే మీకు లెక్కలేదా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు.



# సోడా తయారీ యూనిట్ల ఆకస్మిక తనిఖీ

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరం విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని తూర్పు గోదావరి మరియు కాకినాడ జిల్లాలో గల రెండు సోడా తయారీ యూనిట్లను శనివారం విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి మరియు రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం రూరల్ మండలములోని బొమ్మూరు గ్రామములోని కేశవరం రోడ్డు లో గల రామ్స్ బేవరేజెస్ సోడా తయారీ యూనిట్‌ను తనిఖీలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వారు నాలుగు స్ట్రాబెర్రీ గోలీ సోడా బాటిళ్ల (ఒక్కొక్కటి 3 లీటర్లు చప్పున) నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించడం జరిగింది. సదరు సంస్థ ప్యాకర్‌గా నమోదు కాబడనందున మరియు ఉత్పత్తుల పై స్టాట్యూరీ డిక్లరేషన్‌లను లేనందున లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వారు రెండు కేసులు నమోదు చేశారు.
కాకినాడ జిల్లాలోని పెద్దాపురం మండలం మరియు గ్రామములోని సంస్కృతి గోలి సోడా ఎంటర్ప్రైస్ యూనిట్‌ను తనిఖీలో గోలీ సోడా బాటిళ్లపై బ్యాచ్ నంబర్ మరియు తయారీ తేదీ పేర్కొనబడనందున ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వారు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 యొక్క బ/ం 23,26 (1) క్రింద కేసును ఫైల్ చేసారు మరియు ఖీూా చట్టం 2006 యొక్క బ/ం 38 ప్రకారం మెరుగుదల (×ఎజూతీశీజవఎవత్) నోటీసును జారీ చేసారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వారు లెమన్ గోలీ సోడా బాటిళ్ల (3 లీటర్లు) నమూనాలను విశ్లేషణ నిమిత్తం సేకరించారు. లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వారు సదరు సంస్థ ప్యాకర్‌గా నమోదు కాబడనందున మరియు ఉత్పత్తులపై స్టాట్యూరీ డిక్లరేషన్‌లను లేనందున ఒక్క కేసును మరియు ధృవీకరించని తూకం యంత్రాన్ని కలిగివున్నందున మరొక కేసు మొత్తం రెండు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ అనధికారిక కూల్ డ్రింక్స్, సోడా పరిశ్రమలపై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ప్రభుత్వ అనుమతులు లేకుండా కూల్ డ్రింక్స్,సోడాపరిశ్రమలనునిర్వహిస్తున్నట్లైతేసంబందిత యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపియున్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులుముత్యాలునాయుడు,నాగవెంకటరాజు, జగన్నాధ రెడ్డి, భార్గవ మహేష్, లక్ష్మీనారాయణ, నవీన్, జీవా, శివ, వీరబాబు, కిషోర్ మరియు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి, మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.





## 200 ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వికాస ఆద్వర్యం లో ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ వారి సహకారంతో వివిధ కళాశాలలకు చెందిన సుమారు 200 ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ అందించడం జరిగింది. శనివారం జీఎస్‌టిలో ఇంటన్షిప్ ప్రోగ్రాం ముగింపు సందర్భముగా దంటూ కాళ్ళ క్షేత్రంలో ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం జరిగినది. ముఖ్య అతిధిగా హాజరయిన కే.లచ్చరావు విద్యార్థులను ఉద్దేశించి జీఎస్‌టిలో మరిన్ని విషయాలను సంగ్రహించి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్న్‌షిప్ విద్యార్థులకు జీఎస్‌టిలో ఆన్ ది జాబ్ ట్రైనింగ్ అందించిన బి.వి.సీతాపతిరావు మరియు వివిధ కళాశాలరా ప్రిన్సిపల్స్, హెచ్‌వోడీ ల చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రదానం జరిగినది.

## కన్నబాబు గెలుపు కోసం తిరుమలకు సైకిల్ యాత్ర



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ ఎమ్మెల్యేగా కురసాల కన్నబాబు అఖండ మెజార్టీతో గెలుపొందాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు ఆయనకు కలగాలని కళ్యాణ్ కృష్ణ యువసేన అధ్యక్షుడు ధోని శ్రీను అన్నారు. శనివారం స్థానిక సర్పవరం జంక్షన్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ధోని శ్రీను ఆధ్వర్యంలో కన్నబాబు కార్యాలయ ఉద్యోగి సతీష్ బాబు తదితరులు కాకినాడ నుండి తిరుమల తిరుపతికి వెంకన్న మాల ధరించి సైకిల్ యాత్ర చేపట్టారు. వైస్సార్సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి ఎమ్మెల్యే, కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఆశీస్సులతో సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ధోని శ్రీను మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యేగా వైసీపీ పార్టీ తరఫున అఖండ మెజార్టీతో గెలవాలని ఆ తిరుమల వెంకన్న ని మొక్కడం జరిగిందన్నారు. ఏడు రోజులు పాటు సైకిల్ యాత్ర చేసి ఆఖరి ఎనిమిదవ రోజు స్వామి వారి కొండపైకి శ్రీవారి మెట్లు ఎక్కి దర్శనం చేసుకుని మొక్కలు తీర్చుకుంటామని, కన్నబాబుకి వెంకన్న ఆశీస్సులు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేపట్టిన శ్రీను బృందానికి కాకినాడ రూరల్ నియోజక వర్గానికి చెందినవైసీపీనాయకులు,కార్యకర్తలుమద్దతుతెలిపి అభినందించారు.

## పెద్దగరువు గ్రామంలో గోమాత పూజ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం పెద్దగరువు గ్రామంలోతిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇచ్చిన పిలుపుమేరకు శనివారం గోమాత పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిచ్చినకోళ్ళ సుదర్శన్ రావు, అల్లవరం మండల ధర్మ రక్షక్ గుడాల పుల్లయ్య శెట్టి, కట్టా నారాయణమూర్తి, అల్లవరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శనీశ్వర స్వామి ఆలయంలో భక్తులు తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. తైలాభిషేకముల ద్వారా రూ.1,65,065,అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.37,705 ఆదాయం వచ్చాయని ఆలయ కార్య నిర్వహణాధికారిణి కె.విజయలక్ష్మి తెలియజేశారు.

# పోలీస్ శాఖలో అవినీతి తిమింగళం

- రావులపాలెం పోలీస్ స్టేషన్ పై మరోసారి ఏసీబీ దాడి
- 50 వేలు లంచం తీసుకుంటూ చిక్కిన టౌన్ సీఐ ఆంజనేయులు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నీతిగా వ్యవహరించాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడుతున్నారు. తప్పు చేసి దొరికితే బెయిలు ఖర్చు కంటే పోలీసులకు ఇచ్చే ఖర్చులే ఎక్కువ అంటూ విమర్శిస్తున్నారు. గతంలో ఇదే స్టేషన్లో పని చేసిన ఎస్సై వెంకటరమణ ఒక కేసు వ్యవహారంలో డబ్బులు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించిగా ఎస్సై ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ ఘటనను ప్రజలు మరవకముందే అదే స్టేషన్ లో మరో అవినీతి అధికారి సీఐ ఆంజనేయులు పట్టుబడ్డాడు. నెలల కాలంలోనే రెండోసారి ఏసీబీ అధికారులు దాడి చేయడంతో పోలీస్ స్టేషన్‌లలో ఏమేరకు అవినీతి పేరుకు పోయిందోననిప్రజలుముక్కుమీద వేలేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్తే రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో గత నెలలో కోడిపందాలు వేస్తుండగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థల యజమాని కుచ్చర్లపాటి లక్ష్మణ్‌రాజు అనే వ్యక్తి కూడా పట్టుబడ్డాడు. సదరు వ్యక్తిని సిఐ డబ్బులు డిమాండ్ చేసాడు. అడిగిన సొమ్ము ఇచ్చుకోలేనంటూ లక్ష్మణ్‌రాజు ప్రాధేయపడ్డాడు. అప్పటినుండి కేసులో చిన్న సెక్షన్‌లు వేస్తానని, లేదంటే ఛార్జ్ షీట్ లో కఠిన సెక్షన్లను చేర్చి, రౌడీ షీట్ వేస్తానని బెదిరించాడు. తన బాధలు చెప్పిన కూడా పట్టించుకోకుండా సిఐ ఆంజనేయులు అడిగిన సొమ్ము ఇవ్వాలసిందే అంటూ వేధింపులకు గురి చేసాడు. దాంతో బాధితుడు చేసేదేమీ లేక ఏసీబీ ని ఆశ్రయించాడు. రాజమండ్రి ఏసీబీ డీఎస్పీ శ్రీహరిరాజు తన బృందంతో ఉదయాన్నే స్టేషన్‌కు చేరుకొని బాధితుడు దగ్గరనుండి సిఐ ఆంజనేయులు 50వేలులంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు. నియోజకవర్గంలో ఇదే తరహాలో పోలీస్ స్టేషన్‌ల వద్ద భారీగా అవినీతి జరుతుతుందని స్టేషన్ లో ఏ పని జరగాలన్న ఒక రేట్ ఫిక్స్ చేసి బయట వ్యక్తులను వ్యక్తిగతంగా మెయింటనెన్స్ చేస్తూ మామూళ్ల వసూళ్లకు ఉపయోగిస్తున్నారని ప్రజల్లో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాళ్ళ నెంబర్‌కుఫోన్‌పే లాంటివి చేయించుకుంటూ తెలివిగా తప్పించుకుంటున్నారని విమర్శిస్తున్నారు. స్టేషన్‌లో పనిచేస్తున్న ఉన్నతాధికారులకంటే దిగువ స్థాయిపనిచేస్తున్న కానిస్టేబుళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, స్టేషన్‌లో ఏ పనైనా జరగాలంటే స్టేషన్ రైటర్లదే హవా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారులుస్పందించిఅవినీతికి పాల్పడు తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డాక్టరేట్‌తో సుబ్బారావుకు ఘన సత్కారం



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** బహుముఖ ప్రజ్ఞాశాలి వి.వి.వి.ఎస్ సుబ్బారావు గౌరవ డాక్టరేట్ తో పాటు భారత కళా రత్న అవార్డును అందుకున్నారు. సుబ్బారావు లో ఉన్న ప్రతిభను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో ఘనంగా సత్కరించారు. ఫౌండర్ పి.మాన్యుల్ ముఖ్య అతిథిగా న్యాయమూర్తి కె.వెంకటేశన్, సైబర్ క్రైమ్ సూపెరిండెంట్ ఆఫ్ పోలీస్ డి.రంగరాజు, ఢిల్లీ మెట్రో రైల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎన్.బాలసుబ్రమణ్యన్ తదితరుల చేతుల మీదుగా డాక్టరేట్ తో పాటు భారత కళా రత్న పురస్కారాన్ని అందజేశారు. డాక్టరేట్ రావడం పట్ల పాత్రికేయులు, అధ్యాపకులు కుటుంబసభ్యులు తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు, మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,57,460/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.69,805/-లు, కేశఖండన ద్వారా రూ.7,640/-, తులాభారం ద్వారా రూ.250/- వెరశి రూ.3,35,155/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిర్ధిష్టమైన లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు వెళ్ళాలి





- వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** నిర్ధిష్టమైన లక్ష్యాలను విద్యార్థులు ఏర్పరచుకుని ముందుకు వెళ్ళాలని ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులుశ్యండమూరి వీరేంద్రనాథ్ సూచించారు. శనివారం తాళ్ళరేవు మండలం పటవల గ్రామ పరిధిలో పైడా గ్రూప్ విద్యాసంస్థల లోని ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ ఆడిటోరియంలొ "ప్లేస్‌మెంట్ డే సెలబ్రేషన్"పేరుతోడిప్లొమా,డిగ్రీ, ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు వివిధ కంపెనీలలో నియామకాలు సాధించిన 362 మంది విద్యార్థులు యొక్క తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ హాజరైవిద్యార్థులు,తల్లి దండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. జీవితంలో నిర్ధిష్టమైన లక్ష్యాలను పెట్టుకుని ముందుకు సాగాలని. అందరూకష్టపడి చదవమనిచెబుతారని,కానిఇష్టపడిచదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నతమైన ఉద్యోగంలొ చేరినాతల్లిదండ్రులకుఎప్పుడుమంచి కుమారుడు, కుమార్తెలుగా ఉండాలని సూచించారు.
యాజమాన్యం తరపున దుస్సాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా కాకినాడ జేఎన్‌టీ యూనివర్సిటీకంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ కృష్ణమోహన్, డీన్ డాక్టర్ వీరభద్రరావు, డీ.డీ.రవీంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ కేశవ్, సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, రవికుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్లమూరులో రైతు సదస్సు - పాల్గొన్న రైతులు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలో ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటి (రాజమహేంద్రవరం) వ్యవసాయ కళాశాల విద్యార్థులచే శనివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ రమణమూర్తి, గోదావరి జోన్ అసోసియేట్ డీన్ ఆఫ్ రీసెర్ శ్రీనివాస్, దయాకర్, ఉషారాణి, సుదీర్, సీతారామశర్మ, తదితరులు రైతులకు వ్యవసాయంపై పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కంటే వీర్రాఘవరావు, దొరబాబు, ఉండమట్ల భాస్కరరావు, కోన వెంకటరమణ, కర్రి పరశురామ్, పలువురు రైతులు, వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం జగన్నాధపురానికి చెందిన తాళ్ల సతీష్ కుమార్ (36) ట్యూషన్ మాస్టర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం వాడపల్లి వెంకన్న దర్శనం నిమిత్తం తన ఇంటి వద్ద మోటార్ సైకిల్ పై వస్తూ ఉండగా లొల్ల లాకులు ఆత్రేయపురం గ్రామం వద్దకు వచ్చేసరికి గుర్తుతెలియని వాహనం ఢీకొంది.
దీంతో బలమైన గాయాలు అయ్యాయి. అక్కడి నుండి 108 వాహనంలో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా మృతి చెందాడు. చిన్నాన్న తాళ్ల ప్రసాదరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎస్.శ్రీనివాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
26 మే 2024
2

## ఈ నెల 29న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఈ నెల 29వ తేదిన ఉదయం 11 గంటలకు, మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించబడునని మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ సమావేశంలో ఒక అంశంపై సమావేశం నిర్వహించబడునని కమీషనర్ తెలిపారు. కావున పురపాలక సంఘ వివిధ శాఖల విభాగాధిపతులు విధిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.



## దివ్యాంగ విద్యార్థుల సర్వే

**కె.గంగవరం, మేజర్ న్యూస్ :** కె.గంగవరం మండలంలోని ప్రత్యేక అవసరాలున్న పిల్లల భవిత కేంద్రం ఐఈఆర్‌టి-వై సౌభాగ్యలక్ష్మి, సత్యనారాయణ దివ్యాంగ విద్యార్థుల సర్వే నిర్వహించుచున్నారు. మండలంలోని ప్రతి అంగనవాడి సచివాలయాలను సందర్శించి వారి నుండి, 18సంవత్సరాల లోపు దివ్యాంగుల పూర్తి వివరాలను సేకరించుచున్నారు. ఈ సర్వేలో ఏ పాఠశాలలోను పేరు నమోదుకాని పిల్లలను గుర్తించి వారి నివాసానికి దగ్గరలో ఉన్న పాఠశాలలో చేర్పించు విధంగా తల్లిదండ్రులకు సూచించుచున్నారు. ఈ దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా కల్పించే రాయితీలను గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సర్వే - జూన్ 9వ తేది వరకు నిర్వహించనున్నారు.



# జనసేనదే గెలుపు

- 20వేల మెజార్టీతో విజయం సాధిస్తున్నాం
- రూరల్లో కూటమిగా ప్రజాపాలన అందిస్తాం
- నాకు సహకరించిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, రూరల్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు
- మీడియా సమావేశంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** దేశంలో నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేనపార్టీఎమ్మెల్యేఅభ్యర్థిపంతం వెంకటేశ్వర రావు (నానాజీ) పేర్కొన్నారు. శనివారం స్థానిక గంగరాజునగర్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో పంతం నానాజీ మీడియా సమావేశంలో మాట్లాడారు. జూన్ 4వ తేదీ అద్భుతమైన ఫలితాలు చూస్తారన్నారు. ముఖ్యంగా నేను పోటీచేసిన కాకినాడ రూరల్‌లో సుమారు 20వేలు పైన మెజారిటీతో గెలుపొందబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం పిఠాపురంతోపాటు పక్కనే ఉన్న కాకినాడ రూరల్‌పై దృష్టి నిలిపిందన్నారు. జూన్ 4కౌంటింగ్ రోజున ఓట్ల లెక్కింపులో దౌర్జన్యాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం ఉందని, తమ కూటమి తరఫునాయకులు, కార్యకర్తలు పారదర్శకంగా సిద్ధంగా ఉన్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.అందరూశాంతియుతంగా ప్రవర్తిద్దామన్నారు. లెక్కింపు పూర్తయి డిక్లరేషన్ ఫారం తీసుకునే వరకు ఏజెంట్లు బయటకు రావద్దని సూచించారు. పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనతో కూటమి ఏర్పాటుకు తోడ్పడ్డారన్నారు. చంద్రబాబు దూరదృష్టి రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం పార్టీలు కాకుండా ఎన్డీఏకూటమిఉందన్నారు.ఎవరూమనల్ని విడదీయలేరన్నారు. గత రెండు నెలలుగా తనకు సహకరించిన జనసేన, టిడిపి, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గెలిచిన తర్వాత విద్య, వైద్యం,ప్రజలు స్థానిక సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి టీమ్ వర్క్ చేస్తామని అన్నారు. ఆర్భాటాలకు పోకుండా ప్రజలకు పనికొచ్చే పనులు చేస్తామన్నారు. కాకినాడ రూరల్‌లో నకిలీ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేద్దామనుకున్నా, వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నామన్నారు. ఇంకా ఎక్కడైనా నకిలీ పట్టాలు ఉంటేచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాకినాడ బీచ్‌ను బాగా అభివృద్ధి చేసి పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదారపు తాతాజీ, పుల్ల శ్రీరాములు, పంతం రాంబాబు, తూము బన్ను, పాలిక రమణ, భోగిరెడ్డి గంగాధర్, కొండబాబు, బండారు మురళి, మాచవరపు సత్యనారాయణ, విత్తనాల రమణ, పాండ్రకి రాజు, విత్తనాల అప్పారావు, నున్న గణేష్ నాయుడు, సాదే ముసలయ్య, నందిపాటి త్రిమూర్తులు, తాటికాయల వీరబాబు, బత్తుల దొరబాబు, రాయుడు అనిల్, కుదుపూడి బాలాజీ, పుల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు వరద సహాయక చర్యలు చేపట్టాలి



**కూనవరం, మేజర్ న్యూస్ :** రానున్న వరదల దృష్టిలో పెట్టుకొని ప్రతి సచివాలయ కేంద్రంలో బఫర్ స్టాక్ ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరింది . సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆవుల ఉపేంద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశం లో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి యేటా వస్తున్న వరదలకు పోలవరం ముంపు ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి అందరికి తెలిసిందే. ఈ ఏడాది అయినా ప్రతి సచివాలయంలో బఫర్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.గతంలో లాగా వరదలు వచ్చినపుడు ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఇప్పటినుండే సహాయక చర్యల ప్రణాళికలు,భాద్యత అధికారులు తీసుకోవాలని సూచించారు.బఫర్ పాయింట్లో బియ్యం, పప్పు, మంచి నూనె,కిరోసిన్ వంటి నిత్యావసర వస్తువులు సరిపడా ఉంచాలని అన్నారు.అలాగే రహదారులు మంచినీరు, విద్యుత్ వంటి సమస్యలపై దృష్టి ఉంచాలని అన్నారు.పడవలు,లాంచీలు సిద్ధంగా ఉంచాలని అన్నారు.అలాగే భద్రాచలం మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థిని కారుణ్య మృతి చాలా బాధాకరమని జరిగిన సంఘటనకి యాజమాన్యం మరియు పోలీస్ యంత్రాంగం విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసారని అనంతరం ఆమెను తీవ్ర గాయాలతో లతో ప్రభుత్వం లో చేర్చాగా మృతి చెందిందని దీనిపై కళాశాల గుర్తింపును రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆవుల మురళి, తాళ్లూరి శ్రీనివాసరావు,పాయం సత్యనారాయణ, కర్నాటి శ్రీనివాసరావు,, బి. సుబ్బయ్య, రామారావు, వెంకటేశ్వరావు, తమ్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు నీతి కథలపై బోధన



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురంప్రధమశ్రేణి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా శనివారం గ్రంధాల యాధికారి పాలంకి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వాట్సప్ ద్వారా పంపించిన నీతి కథలు, ఇంగ్లీష్ స్టోరి వినిపించడం జరిగింది. పి.మనోహర్ స్పోకెన్ ఇంగ్లీష్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తక సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు కొమ్మన అప్పారావు, ఎల్.రాజు, బి.అరవింద్, ఎస్.రాజేష్, సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మృతి ఘటనపై విచారణకు గ్రామస్తుల ధర్నా

**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** కామవరపుకోట మండలం వీరిశెట్టి గూడెం గ్రామానికి చెందిన పాపమ్మఅనే మహిళ మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ వీరిశెట్టి గూడెం వద్ద మృతదేహంతో పాపమ్మ కుటుంబ సభ్యులు ధర్నానిర్వహించారు. దినితో కిలోమీటర్ మేర స్తంభించిన ట్రాఫిక్. వీరిశెట్టిగూడెం గ్రామంలోదర్శనపు పాపమ్మని ఈ నెల 13వ తేదీన రాత్రి ఎవరోకొట్టి పడేసారని,ఆమెను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అన్నారు.

చికిత్స పోందుతూ మృతి చెందింది అని వీరిశెట్టిగూడెం గ్రామం అడ్డ రోడ్డులో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రాస్తా రాకో చేశారు. తమకు న్యాయం కావాలి అని,కొట్టి చంపారో లేక ప్రమాదమో అనుమానం ఉంది అని,పోలీసులు తగిన నాయ్యం చేయాలనీ డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న వారితో తడికలపూడి ఎస్సై జయబాబు మాట్లాడి ఆందోళనను విరమింప చేశారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెరగడానికి విజ్ఞాన శిబిరాలు

**పెదవేగి,మేజర్ న్యూస్:** వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని పెదవేగి శాఖాగ్రంధాలయం గ్రంధపాలకుడు తోట అరుణ్కుమార్ ఉన్నారు. పెదవేగిలోని శాఖాగ్రందాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం పలువురు విద్యార్థులు గండపఠనం చేశారు. ఈ సందర్భంగా గ్రంధపాలకుడు అరుణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో గ్రంధపఠనం ఒక భాగం కావాలన్నారు. అప్పుడే ఆ విద్యార్థి ఉన్నతమైన జీవితాన్ని అందుకుంటారని చెప్పారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంధాలయ దర్శనం చేయాలని, అదే వారి జీవితాన్ని ఉన్నతంగా మార్చుతుందని ఆయన తెలిపారు.

## చినుకుపడితే చిత్తడి చిత్తడి

**పెనుమంత్ర,మేజర్‌న్యూస్ :** పొలమూరు, నాగల్లాదిబ్బ, చెన్నాడా చెరువు, బ్రాహ్మణచెరువుపొదలడ,రోడ్డుఅధ్వానంగా తయారయ్యాయి చినుకు పడితే రోడ్లుపై వాహనదారులు ప్రయాణించాలంటే వాహనదారులు ప్రమాదాలకు దారి తీస్తానని బెంబేలెత్తిపోతున్నారు. ప్రమాదాలు కారణం రోడ్ల పైన మట్టి పేరుకుపోవడంతో వాహనాలు జారే పడిపోతున్నారని వాహనదారుల గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు. విచ్చలవిడిగా మట్టి తోలకలు జరగడంతో రోడ్లపై మట్టిపేరుకుపోవడంతో రహదారుల అద్వానంగా తయారయ్యాయని రోడ్ గోతులు మయమై సరిగా లేక ఒక పక్క బాధ పడుతుంటే రోడ్ పైన మట్టి చేరడంతో మరో ప్రమాదానికి చోటుచేసుకునే అవకాశం ఉందని వాహనదారులు గ్రామస్తులు అంటున్నారు.

## కార్యకర్తలే నా బలం - వారే నా బలహీనత

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**పెదవేగి,మేజర్ న్యూస్ :** కార్యకర్తలే నా బలం, వారే నా బలహీనత, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని దెందులూరు మాజీఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల క్యాంపు కార్యాల్షియంలో తనను కలిసిన కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి అనేది కార్యకర్తల కృషి,పట్టుదల మీద ఆధారపడి ఉంటుందన్నారు. గడచిన ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలతోపాటుగా కూటమిలోని జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిదని, వారి చేసిన కృషి ఫలితం మరో పదిరోజుల్లో తనను ఎమ్మెల్యేగా నిలబెడుతుందని ఆయన పేర్కొన్నారు. వారి కష్టాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని, వారికి ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటానని ఆయనతెలిపారు.ఎన్నికలరోజున కొప్పులవారి గూడెంలో టీడీపీ కార్యకర్తలపై దౌర్జన్యం చేయడమే కాక,తిరిగి వారిపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమన్నారు. వైసీపీ వర్గీయుడు దాడిచేస్తుండగా ఆత్మరక్షణకు అడ్డుకునే సమయంలో తగిలిన చిన్న గాయాన్ని బూతద్దంలో చూపించి, హత్యాయత్నం కేసు పెట్టడం శోచనీయమని ఆయన చెప్పారు. తొలుత సాధారణ వివాదం అని కేసుపెట్టిన పోలీసులు 41 నోటీసు ఇస్తామని స్టేషన్‌కు పిలిపించారని, స్టేషన్‌కు వెళ్ళిన తరువాత నీపై హత్యకేసు ఉంది. అరెస్టు చేస్తున్నామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు అధికార పక్షంతో అంటకాగిన అధికారుల్లో కొంతమంది ఇంకా వైసీపీ భజన చేస్తున్నారని. ఇది సరైన విదానం కాదని, ఇలాగే ఉంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభాకార్ హితవు పలికారు

## ముసునూరు పిహెచ్‌సి ఆకస్మిక తనిఖీ

**ముసునూరు,మేజర్ న్యూస్:** ముసునూరు మండలం ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నూజివీడు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ జాస్తి జగన్మోహన్రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను వైద్య అధికారిని అడిగి తెలుసుకున్నారు, వైద్య పరీక్షలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

# లాగ్ రిజిస్టర్‌లో నమోదు తప్పనిసరి





- జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్
- ఈవీఎం స్ట్రాంగ్ రూములు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్ట్రాంగ్ రూము పరిశీలనకు వచ్చిన అభ్యర్థులు, ఏజెంట్లు వివరాలు లాగ్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అన్నారు. కాకినాడ జేఎన్టీయూలో భద్రపరిచిన ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత, నిఘా వ్యవస్థను శనివారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..ఇతర ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. డా. బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో భద్రపరిచిన పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను పరిశీలించి,అధికారులువివరాలుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం లాగ్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూలో ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో సురక్షితంగా భద్రపరిచడం జరిగిందన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత, నిఘా వ్యవస్థను పరిశీలించేందుకు రెండు మూడు రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఏజేంట్లును తీసుకువెళ్లడం జరుగుతుందని, స్ట్రాంగ్ రూముల పరిశీలనకు వచ్చేవారి వివరాలు తప్పనిసరిగా లాగ్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## 27 నుంచి ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల నందు ర్యాంకుల వారీగా ధ్రువపత్రాల పరిశీలన

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏపీ పాలిసెట్ కౌన్సెలింగ్ ఈ నెల 27 వ తేది నుంచి ప్రారంభం కానున్నట్లు ఆంధ్రా పొట్టెక్నిక్ ప్రిన్సిపాల్ నల్లి జనార్ధనరావు పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి ధృవపత్రల పరిశీలనకానున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించిన విద్యార్థులు తమకు సమీపంలోని కేంద్రాలలో (హెల్ప్ లైన్ సెంటర్) హాజరు కావొచ్చని తెలిపారు. కాగా ఈ నెల 24 నుంచి జూన్ 2 తేది వరకు ష్ట్రజూ://ఖజూజూశీశ్రీ.ఎఎవ్అఅఎ.అఅ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్ ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ర్యాంకుల వారీగా ఈ నెల 27 నుంచి జూన్ 3 వ తేది వరకు ఫిజికల్ గా హాజరు అయ్యి సర్టిఫికెట్ లను వెరిఫై చేయించుకోవాలని సూచించారు.
కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు రెండు సెట్ల జరాక్స్ కాపీలను తీసుకురావాలని తెలిపారు. మే 31 నుంచి జూన్ 5వ తేది వరకు అప్షన్ లు నమోదు చేసుకోవాలని, అదే నెల 5వ తేదీన ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉందని చెప్పారు. జూన్ 7న సీట్లు కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఎస్టీ కాటగిరి విద్యార్థులు ఆంధ్రా పాలిటెక్నిక్‌లో హాజరు కావచ్చు. స్పెషల్ కేటగిరి విద్యార్థులు (పిహెచ్, క్యాప్, ఎన్ సి సి,స్పోర్ట్స్అండ్ గేమ్స్ విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కేంద్రాలలో హాజరై తమ సర్టిఫికెట్లను పరిశీలన చేసుకోవాలని సూచించారు .కౌన్సెలింగ్ కు తీసుకురావాల్సిన సర్టిఫికెట్లు :1)ప్రాసెసింగ్ ఫీ పేమెంట్ రిసీప్ట్. 2) పాలిసెట్ హాల్ టికెట్. 3) ఏపీ పాలిసెట్ ర్యాంక్ కార్డ్. 4) ఎస్ ఎస్ సి లేదా దానికిసమానమైన విద్యార్హత ఉన్న ఒరిజినల్ /ఇంటర్నెట్ మార్కుల జాబితా. 5) 4-10 వరకు స్టడీ సర్టిఫికెట్ లేదా రెసిడెంట్ సర్టిఫికెట్ (10ష్త్ర ప్రైవేట్ స్టడీ). 6) 2024-25 కి సంబంధించి (ఇుబొ) సర్టిఫికెట్ (ఓ సి అభ్యర్థులు). 7) 2021 జనవరి 1 తరువాత తీసుకున్న ఇన్ కం సర్టిఫికెట్. 8) బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం 9) టీసీపైన తెలిపిన సర్టిఫికెట్లు ఒరిజినల్స్ తో పాటు రెండు సెట్ల నకలు కాపీలు తీసుకురావాలి.

**ర్యాంకుల వారీగా ధ్రువ పత్రాల (సర్టిఫికెట్స్) పరిశీలన తేదీలు :**

మే27 (1-12000 ర్యాంకుల వరకు), మే 28 (2001-27000 ర్యాంకుల వరకు), మే 29(27001-43000 ర్యాంకుల వరకు వరకు), మే 3043001-59000 ర్యాంకుల వరకు), మే 31(59001-75000 ర్యాంకుల వరకు), జూన్ 175001-92000 ర్యాంకుల వరకు), జూన్ 02(92001 - 108000 ర్యాంకుల వరకు), జూన్ 3 (108001- చివరి ర్యాంక్ వరకు)ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ నల్లి జనార్ధనరావు కోరారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

- కార్పొరేషన్ కమిషనర్ ఆదేశం
- పలు ప్రాంతాలలో పర్యటించి సమీక్ష



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పైప్ లైన్ మరమ్మత్తుల కారణంగా నగరంలో మంచినీటి ఎద్దడి లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధికారుల ఆదేశించారు. శనివారం అయన దుమ్ములపేట, సంజయ్ నగర్, డైరీ ఫారం ప్రాంతాలలో ఎస్‌ఈ సత్య కుమారి, ఇతర సిబ్బందితో కలిసి పర్యటించారు. ఆయా ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్న నేపధ్యంలో స్వయంగా ప్రజలతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. శశికాంత్ నగర్ ఫిల్టరేషన్ ప్లాంట్ కు వెళ్లే ముడినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలను అరికట్టేందుకు మరమ్మత్తులు చేస్తున్న దృష్ట్యా ఒకటో డివిజన్ నుంచి 13 డివిజన్ వరకు ఈనెల 23వ తేదీ నుంచి నీటి సరఫరా నిలుపుదల చేశామన్నారు. అయితే మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ మంచినీటి ట్యాంకర్ల తో పాటు, ప్రైవేట్ ట్యాంకర్లను కూడా రప్పించి ఆయా ప్రాంతాలలో ప్రజలు ఇబ్బంది పడకుండా నీరు అందిస్తున్నామన్నారు.ఈ క్రమంలో శనివారం దాదాపు 14 ట్యాంకర్ల ద్వారా సుమారు 80కి పైగా ట్రిప్పులు వేసి నీటి సమస్య తీర్చామన్నారు. అయినప్పటికీ ఎక్కడైనా నీరు అందకపోయినా,ఇబ్బందులు ఉన్న తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తేట్యాంకర్లనుపంపించి పరిష్కరిస్తామన్నారు. అత్యవసర మరమత్తుల దృష్ట్యా ఏర్పడ్డ ఈ అవాంతరానికి ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు.

నీటి సమస్య ఉంటే మొబైల్ నెంబర్లు 9849906507, 9959799138, 9676770461, 9848471415నెంబర్లను సంప్రదించ వచ్చునని కమిషనర్ సూచించారు.

## భక్త జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

- భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు





**ఆత్రేయపురం మేజర్‌న్యూస్ :** కలియుగ వైకుంఠం వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాతసేవఅనంతరం స్వామి వారికి నీరాజనం మంత్ర పుష్పం తదితర పూజాకార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు.
రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు.
ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం, ఏలూరు, రాజమహేంద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై శ్రీనివాసు తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్వామివారి ఆదాయం రూ.35 లక్షలు సమకూరింది.

## మానవత్వం చాటుకున్న జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత



**కోరుకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరు డా. కే.మాధవీలత విధినిర్వహణలో భాగంగా శనివారం మధురపూడి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గాడాల వద్ద యాక్సిడెంట్ కు గురైన క్షత గాత్రులను చూసి వాహనాన్ని ఆపి వారి క్షేమా సమాచారంపై సీసీనీ పంపివాకబు చెయ్యడం జరిగింది. వెంటనే 108 అంబులెన్సు రప్పించి రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రి తరళించే ఏర్పాట్లను స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు.వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్‌తో మాట్లాడి యాక్సిడెంట్‌లో గాయాలు పాలైన క్షతగాత్రులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించాలని కలెక్టరు ఆదేశించారు.